క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టాలి

చౌటుప్పల్ : గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. హమాలీ చార్జీల పేరిట రైతుల వద్ద రూ.35 వసూలు చేస్తూ కూలీలకు మాత్రం రూ.20 చెల్లిస్తూ మధ్య దళారీలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. గోనెసంచులు, సుతిలీ, టార్పాలిన్‌లు రైతులే తెచ్చుకోవాలంటు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మంచినీటి వసతి, ప్రథమ చికిత్స కిట్లు కూడా ఉండడం లేదన్నారు. రైతులకు ఆయా కొనుగోలు కేంద్రాల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి



చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : మండలంలోని పలు గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఎంపీగా బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శక్తికేంద్రాల ఇంచార్జీలు, గ్రామాల బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన నిరుపేద షేక్ జహరాబీ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. భారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మృతురాలి కుటుంబానికి రూ. 12వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చింతల ఉపేందర్, పానుగంటి లింగస్వామి, శనిగారం పాండు, గంగపురం అర్జున్, శివశంకర్, సుర్వి రాము, రమేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిక

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ తొర్పునూరి స్వప్నరాజశేఖర్‌గౌడ్‌తో పాటు ఆయన అనుచర వర్గం సుమారు 100మంది ఆదివారం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు భాస్కర్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. వారిలో మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు పరమేశ్వర్‌గౌడ్, సత్యంగౌడ్, కొండల్‌రెడ్డి, జంగారెడ్డి, రాజు, ఉమేష్ వున్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి..



కాంగ్రెస్‌లో చేరిన కన్నెబోయిన వెంకన్న

మోత్కూరు : బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు, షేక్ అనీఫ్, రాగిబావి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కన్నెబోయిన వెంకన్నఆదివారం కాంగ్రెస్ పార్టీలో ఆ పార్టీ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణల సమక్షంలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండగోని రామచంద్రు గౌడ్, పురుగుల నర్సిహ, కారుపోతుల వెంకన్న, కొణతం నరేందర్‌రెడ్డి, బీసు శ్రావణ్, మూల నర్సింహ, జంగ సోమరాజ్, పనుమూరి సత్తిరెడ్డి, ఆలకుంట్ల నర్సింహ, ఆలకుంట్ల శ్రీను తదితరులున్నారు.

జయప్రదం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఈ నెల 27న నిర్వహిస్తున్న మహనీయుల జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ కోరారు. ఆదివారం పట్టణ కేంద్రంలో జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఎస్‌పీ పట్టణ అధ్యక్షుడు భారత భూషణ్, నల్ల నాగేశ్, చెరుకు నరేశ్, గునిగంటి మల్లేశ్, కొయ్యడ నర్సింహ, తండ రమేశ్, శ్రీశైలం, కిషన్, అంజనేయులు పాల్గొన్నారు.

ముత్తిరెడ్డిగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఎల్లేష్



మోటకొండూర్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా జోరుక ఎల్లేష్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

● కీర్తిప్రతిష్ఠలు తెచ్చుకోవాలి



భువనగిరిలో ఆదివారం రాత్రి నిర్వహించిన కాంగ్రెస్ రోడ్‌షోలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుమార్తె కుంభం కీర్తిరెడ్డిని ఆశీర్వదిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు మేలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : కాంగ్రెస్‌పార్టీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఇంద్రపాలన గరం గ్రామానికి చెందిన అంబేడ్కర్ యూత్ సొసైటీ అధ్యక్షుడు నల్ల శంకరయ్య ఆధ్వర్యంలో 30కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతీ హామీని రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహ, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పూస బాలకిషన్, నాగు అంజయ్య, పెద్దబోయిన వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రమోదీతోనే త్రీడీలు సాధ్యం

● బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

భూదాన్‌పోచంపల్లి : మోదీతోనే త్రీడీలు (దేశం, ధర్మం, డెవలప్‌మెంట్) సాధ్యమని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. ఆదివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన 40మంది వారాల మల్లారెడ్డి ఆధ్వర్యంలో బూర నర్సయ్యగౌడ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ హయాంలోనే ఇండియా ప్రపంచంలో ఐదో శక్తివంతమైన ఆర్థిక దేశంగా ఎదిగిందని తెలిపారు. 23న భువనగిరిలో నామినేషన్ కార్యక్రమానికి కార్యకర్తలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దాసరి మల్లేశం, పడమటి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు ఎన్నం శివకుమార్, చిక్క కృష్ణ, రంగారెడ్డి, గుండ్ల రాజుయాదవ్, డబ్బీకార్ సాహేశ్, గంజి బస్వలింగం, గణేశ్, వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగరడం ఖాయం

రామన్నపేట : భువనగిరిగడ్డపై బీజేపీజెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ధీమావ్యక్తం చేశారు. ఆదివారం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన 50మంది యువకులు జిల్లాకమిటీ సభ్యుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీపాలనా విధానాలను ఆకర్షితులై యువకులు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారనీ తెలిపారు. కార్యక్రమంలో పల్లపు దుర్గయ్య, నకిరేకంటి మొగులయ్య, మైల నర్సింహ, మదూరి ప్రభాకర్‌రావు, కన్నెకంటి వెంకటేశ్వరా చారి, వనం అంజయ్య, బండ మధుకర్ రెడ్డి, జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, గుంటోజు కృష్ణమాచారి, వాకిటి యాదయ్య, గోపగోని అశోక్, గుండెబోయిన మధు, బెజ్జంకి శివకుమార్, గుండాల అంజయ్య పాల్గొన్నారు.

సాగునీటి కాల్వలను పూర్తి చేయిస్తా

● భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్



మాట్లాడుతున్న సీపీఎం అభ్యర్థి జహంగీర్

భూదాన్‌పోచంపల్లి : ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సాగునీటి కాల్వలను పూర్తి చేయిస్తానని భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని కనుముకుల, జూలూరు, పెద్దగూడెం, పిలాయిపల్లి గ్రామాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి సుత్తెకొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం సమరశీల పోరా టాల వల్ల పిలాయిపల్లి కాలువను సాధించి రైతులకు అండగా నిలిచామన్నారు. మూసీ కాలుష్యాన్ని అరికట్టి, గోదావరి జలాలను అందించడంలో గత ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జగదీశ్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, పగిళ్ల లింగారెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నెల్లకంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, బూరుగు భిక్షపతి, పద్మారెడ్డి, పురుషోత్తంరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, నిర్మల, సుగుణమ్మ, జంగారెడ్డి, సామల నర్సిరెడ్డి, అయిల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, పోశయ్య, నర్సింహ, సుజాత, ప్రకాశ్‌రెడ్డి, అచ్చయ్య పాల్గొన్నారు.

ధాన్యాన్ని'ఏ' గ్రేడ్ కింద పరిగణించాలి



అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి తదితరులు

భూదాన్‌పోచంపల్లి : మూసీ పరీవాహకంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఏ గ్రేడ్‌కింద పరిగణించి కొనుగోళ్లు చేయాలని కోరుతూ ఆదివారం అడిషనల్ కలెక్టర్ బెన్‌షాలోమ్‌ను డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద కాకుండా బీ-గ్రేడ్ కింద కొనుగోలు చేస్తుండటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఇంకా ప్రారంభించని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, తూనికల, కొలతల అధికారులు ఆకస్మికదాడులు చేసి తూకంలో జరిగే మోసాలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసుల అంజయ్య, మేకల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్‌ఫామ్ బోర్డులు లేక పరేషాన్



భువనగిరి : బస్టాండ్‌లో ఏర్పాటు చేయని ప్లాట్‌ఫాం బోర్డులు

భువనగిరి : భువనగిరి బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌పై నేమ్ బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు, ఆర్టీసీ డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు ఎక్కడికి వెళతాయో తెలియజేసే బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులు తాము ఎక్కాల్సిన బస్ ఏ ప్లాట్‌ఫాం వద్ద ఆగుతుందో తెలియక అసౌకర్యానికి గురవుతున్నారు. బస్టాండ్‌లోకి వచ్చే బస్ ఎక్కడికి వెళుతుందో తెలియక ప్రయాణికులు బస్సుల వెంట ఉరుకులు పరుగులు పెడుతున్నారు. ప్లాట్‌ఫాం మీద వివిధ ప్రాంతాల పేర్లు తెలియజేసే బోర్డులు గతంలో ఉన్నాయి. అయితే ఆర్టీసీ సంస్థ ఓ ప్రైవేటు వస్త్ర షాపింగ్ మాల్ వారికి బస్టాండ్‌లో ప్లాట్ ఫాం బోర్డులతో పాటు ప్రచారం బోర్డులు ఏర్పాటు చేసేందుకు అనుమతించారు. దీంతో ప్లాట్ ఫాం బోర్డులను తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేసేందుకు 15 రోజులు క్రితమే ప్లాట్ ఫాం బోర్డులు తీసేశారు. మొదట ప్లాట్ ఫాం బోర్డులు ఏర్పాటు చేయకుండా వారికి సంబంధించిన ప్రచార బోర్డుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్లాట్ ఫాం బోర్డులు లేకపోవడంతో ఎక్కడ బస్సులు ఆగుతాయే అర్థం కాక ప్రయాణికులు, బస్సులను ఎక్కడ నిలుపాలో తెలియక ఆర్టీసీ డ్రైవర్లు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో పై యాదగిరిగుట్ట డీఎం శ్రీనివాస్‌ని అడగగా వెంటనే ప్లాట్ ఫాం బోర్డులను ఏర్పాటు చేసే విధంగా చ ర్యలు తీసుకుంటామని తెలిపారు.

శోభాయాత్రను విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఈనెల 23న హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీ పాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సందగళ్ల నాగరాజు గౌడ్, ప్రధానకార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు దేవాలయం నుంచి యాత్ర ప్రారంభమై తంగడపల్లి రోడ్డు, జాతీయ రహదారి, చిన్న కొండూర్ రోడ్డు మీదుగా శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మోత్కూరు : మోత్కూరు పట్టణంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రధాన రోడ్డు నార్కట్‌పల్లి నుంచి హీరో షోరూం వరకు భువనగిరి రోడ్డు వైపు, జ్యోతిరావు పూలే విగ్రహం వరకు కొత్త కరెంటు పోల్స్‌పై లైన్లు, షిఫ్ట్ చేసే సందర్భంగా కరెంటు సరఫరాను నిలిపి వేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థుల మృతిపై విచారణ జరిపించాలి



హాస్టల్‌ను సందర్శించి మాట్లాడుతున్న సంతోష్ నాయక్

భువనగిరి క్రైం : భువనగిరి ప్రభుత్వ ఎస్సీ గురుకుల హాస్టళ్లలో విద్యార్థుల మృతిపై సమగ్ర విచారణ జరిగించాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భుక్య సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం గురుకుల హాస్టల్‌ను సందర్శించి మాట్లాడారు. ఎస్సీ గురుకుల హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని మృతిచెందిన ప్రశాంత్, మూడు నెలల క్రితం ఎస్సీ హాస్టల్‌లో భవ్య, వైశ్యవి, సంవత్సరం క్రితం మనోహర్ మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇంటికో ఉద్యోగం, డబుల్‌బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవి నాయక్, శేఖర్ నాయక్, ప్రవీణ్‌నాయక్, రమేష్ నాయక్, వెంకటేశ్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రమోదీ పథకాలతో ఓట్లు అడగాలి



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

మోత్కూరు : మహిళలు నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని ఆ పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి విజయలక్ష్మి కోరారు. ఆదివారం మోత్కూరులో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ కస్తూరిమాధురి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని సంక్షేమ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమావేశంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మాధవి, చాడ మంజుల, యేశబోయిన రమణ, పోచం సోమయ్య, మధుసోమేశ్వరి, సునీత, కొణతం జ్యోతి, పెరంబోత్ లక్ష్మి పాల్గొన్నారు.

బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం

● జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్



భువనగిరి : కౌన్సిలర్‌కు కండువా కప్పుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్



భువనగిరిలో ప్రచారం చేస్తున్న నాయకులు



రామన్నపేటలో..

భువనగిరి : కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ ఊదరి లక్ష్మీసతీష్ తమ అనుచరులతో కలిసి ఆదివారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో పాశం భాస్కర్ సమక్షలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రధాని కావడం తథ్యమన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుంచి పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాళ్లబంది కృష్ణచారి పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

బీజేపీ భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకులు కోల్లోజు సతీష్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మల్లికార్జున్,తాడూరి కిరణ్‌కుమార్,రాకేష్, భరత్ పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం సుభిక్షం

రామన్నపేట : నరేంద్రమోదీ పాలనలో దేశం సుభిక్షంగా ఉంటుందని బీజేపీ నాయకులు తెలిపారు. ఆదివారం భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు రామన్నపేట, వెల్లంకి, మునిపంపుల జనంపల్లి, సూరారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, నాయకులు నకిరేకంటి మొగులయ్య, ఏలూరి శ్యాం, తాటిపాముల శివకృష్ణ, వనం అంజయ్య, దావనూరి వెంకటేశం, మదూరి ప్రభాకర్‌రావు, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, గుండాల అంజయ్య, ముత్యాల స్వామి, భాస్కర్ ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, అక్కెనపల్లి సైదులు, నరేష్ పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

భువనగిరి రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చీరిక సురేష్ రెడ్డి, ఐవల్దాస్ రాజ్ కాళభైరవ, నవీన్, ఉమేష్ గౌడ్, మల్లేశ్, కుమార్, భానుప్రకాశ్, నాగరాజు, భాను, శివ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

ఆలేరురూరల్ : బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గంగేష్, బడుగు జాహంగీర్, శ్రీనివాస్, కటకం రాజు, భాస్కర్, బండెల సుభాష్, రమేష్, శ్రవణ్, కిషన్, పాల్గొన్నారు.

● పక్షుల దాహార్తి తీరుస్తూ...



రాజాపేట : వేసవిలో నీరు దొరకక పశుపక్షాదులు అల్లాడిపోతున్నాయి. పక్షుల దాహార్తి తీర్చేందుకు రాజాపేట మండల పరిషత్ సిబ్బంది పాటుపడుతున్నారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని చెట్లకు ఉట్లు కట్టడంతో పాటు ప్రహరీపై మట్టి పాత్రలు ఏర్పాటు చేసి నీటిని నిలువ చేస్తున్నారు. ప్రతీ వేసవిలో పక్షుల దాహార్తి తీరుస్తున్నారు.

ర్యాలీని జయప్రదం చేయాలి

గుండాల : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ తాండ్ర అమరావతి, నాయకులు రామకృష్ణారెడ్డి, పాండరి,మహేందర్ రెడ్డి, శ్రీశైలం, ఖలీల్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రాజాపేట మండల అధ్యక్షుడిగా రాంరెడ్డి



రాజాపేట: రాజాపేట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా జాల గ్రామానికి చెందిన మదర్‌డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి నియామకం అయినట్లు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి ఆదివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపల్లి రాంరెడ్డి నియామకం పట్ల పార్టీ నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి 100మంది..



మునుగోడులో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వివిధ పార్టీలకు చెందిన వంద మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో ఆదివారం మునుగోడులో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో సంస్థాన్‌నారాయణపురం పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, మాజీ సర్పంచ్‌లు దోనూరి జైపాల్‌రెడ్డి, ఒగ్గు గణేష్, శ్రీనునాయక్ తదితరలున్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలి



మాట్లాడుతున్న ఎండి.అబ్బాస్

భువనగిరి టౌన్ : నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే ఎండి జహంగీర్‌ను భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.అబ్బాస్ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన ఆవాజ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జహంగీర్ గత 35 ఏళ్లుగా ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. గోదావరి జలాల సాధనకు నిరంతరం పనిచేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నాయకులు ఎంఏ ఇక్బాల్, మీర్ ఖాజా అలీ, ఎస్‌కె లతీఫ్, ఎస్‌కె అమీర్‌పాష, ఎండి.ముక్తార్ హుస్సేన్, యుసుఫ్ అలీ, ఎస్‌డి ఉమర్ షేక్, ఎండి.కయ్యూం, ఎండి.ఇబ్రహీం, ఎండి.మజార్, ఎండి.షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మనబోలులో ఉచిత వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఆర్కే ఆస్పత్రి, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజలకు 107వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో చావా ఫౌండేషన్ చైర్మన్ ఆర్కే హాస్పిటల్స్ యాజమాని రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి పలువురు..



గోపగాని ప్రసాద్‌గౌడ్‌ను బీజేపీలోకి ఆహ్వానిస్తున్న బూర నర్సయ్యగౌడ్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కర్రె బీరుమల్లయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు గోపగాని ప్రసాద్‌గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్‌లు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యులు పల్లెపాటి పెద్ద బాలయ్య, మంగ సోమరాజు, గుర్లేని జహంగీర్‌తో పాటు యువకులున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, మండల, పట్టణ అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, కర్రె ప్రవీణ్, అంకం ఉపేందర్, కర్రె శ్రీకాంత్, కంకల సిద్దులు, కంకల మధు తదితరులున్నారు.

ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు సన్మానం

చిట్యాల: మున్సిపాలిటీలోని పదో వార్డు అంబేద్కర్ నగర్‌లో నూతనంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించి శ్రీరామనవమి రోజు విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. దీంతో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను ఆదివారం పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు బొబ్బిలి శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు.